నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,10 జూన్ 2024

కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వర్మకు శుభాకాంక్షలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: న్యూఢిల్లీ వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రజా ఆశీర్వాదంతో మూడవసారి భారత ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ పదవీ ప్రమాణ స్వీకారోత్సవంలో భాగస్వామ్యం కావడానికి బిజెపి కృష్ణాజిల్లా ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం గొప్ప అవకాశం కల్పించిందని ఉన్నమట్ల కపర్ధి పేర్కొన్నారు. ఈ మేరకు న్యూఢిల్లీ లోని పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఆహ్వానం అందడంతో కృష్ణాజిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు ఆధ్వర్యంలో శనివారం విజయవాడ నుండి విమానంలో బయలుదేరి ఢిల్లీకి చేరుకున్నట్టు తెలిపారు.

ప్రధాని నరేంద్ర మోడీ మంత్రివర్గంలో స్థానం లభించిన నరసాపురం పార్లమెంటు సభ్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మని ఆదివారం ఆంధ్ర భవన్లో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు ఆధ్వర్యంలో స్వయంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేసినట్టు కపర్ది వెల్లడించారు.

ఢిల్లీలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను కలసి శుభాకాంక్షలు తెలిపిన

తపన చౌదరి

ఢిల్లీ/ఏలూరు,మేజర్న్యూస్ : కేంద్ర సహాయ మంత్రిగా నియమి తులైన భూపతిరాజు శ్రీనివాస్ వర్మను ఆదివారం సాయంత్రం ఢిల్లీలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాం జనేయ చౌదరి కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. 34 సంవత్సరాలుగా బీజేపీలో వివిధ హోదాల్లో పనిచేసిన నర్సాపురం పార్లమెంట్ సభ్యులు భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర సహాయమంత్రిగా స్థానం దక్కించుకోవడం బిజెపిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అనటానికి ఒక నిదర్శనమని గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. అనంతరం ప్రధానిమోడీ, కేంద్ర మంత్రుల ప్రమాణ స్వీకార మహోత్సవములో చౌదరి పాల్గొన్నారు.

నాడు సామాన్య బిజెపి కార్యకర్త

ఇప్పుడు కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం

ఓర్పు,సహనంతో అగ్రస్థానానికి చేరుకున్న భూపతి రాజు శ్రీనివాస్ వర్మ



భీమవరం,మేజర్న్యూస్ : ఒకటే పార్టీ, ఒకటే నినాదం, ప్రజా సేవే లక్ష్యంగా 34 సంవత్సరాలు పాటు బిజెపి పార్టీకి అంకితభావంతో పనిచేసిన పశ్చిమగోదావరి జిల్లా భీమవరంకు చెందిన నర్సాపురం పార్లమెంట్ సభ్యులు భూపతి రాజు శ్రీనివాస వర్మ (బిజెపి వర్మ) కేంద్ర మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్నారు. ఒక సామాన్య కార్యకర్తగా బిజెపి పార్టీలో చేరి ఓర్పు, సహనంతో అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బిజెపి ఎంపీగా నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గం నుండి విజయం సాధించి, ఆదివారం రాత్రి న్యూఢిల్లీలో రాష్ట్రపతి భవన్లోప్రధాని నరేంద్రమోడీ మంత్రివర్గంలో చోటు దక్కించుకుని ప్రమాణ స్వీకారం చేశారు. కాగా క్షత్రియ వర్గానికి చెందిన భూపతి రాజు శ్రీనివాసవర్మ1967ఆగస్టు4వ తేదీన భూపతిరాజు సూర్యనారాయణరాజు దంపతులకు భీమవరంలో జన్మించారు. ఆయన విద్యాపరంగా డబుల్ ఎంఏ చేయడంతో పాటుగా ఎంఎల్ లిటరేచర్, బిఎల్ కూడా చేశారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యీయులు. 1991లో బిజెపి పార్టీలో చేరిన శ్రీనివాస వర్మ19 95 వరకు బీజేవైఎం జిల్లా ప్రెసిడెంట్గా,1995 నుండి 97 వరకు భీమవరం టౌన్ పార్టీ ప్రెసిడెంట్గా, 1997 నుండి 99 వరకు పార్టీ జిల్లా కార్యదర్శిగా,19 99 నుండి 2001 వరకు నర్సాపురం పార్లమెంటు కన్వీనర్గా, 2001 నుండి 2003 వరకు బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్గా, 2003 నుండి 2009 వరకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ, 2009లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిజెపి ఎంపీగా పోటీచేసారు. 2010 నుండి 2018 వరకు పశ్చిమగోదావరి జిల్లా పార్టీ అధ్యక్షులుగా, 2018 నుండి 2020 వరకు పశ్చిమగోదావరి జిల్లా ఇన్చార్జిగా, 2020 నుండి 2023 వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అంతే కాకుండా ఈ పార్లమెంట్ కు గతంలో బిజెపి పార్టీ నుండి ఎంపీలుగా ఎన్నికైన కేంద్ర మాజీ మంత్రి కృష్ణంరాజు, గోకరాజు గంగరాజు విజయానికి శ్రీనివాస వర్మ చేసిన కృషిని పార్టీ శ్రేణులు మర్చిపోలేదు. శ్రీనివాస వర్మకు పార్టీ ఏ బాధ్యత అప్పగించినా దానిని సమర్థవంతంగా నిర్వర్తించి సఫలీకృతం అవుతారనే విషయం అందరికీ తెలిసిందే. అంతేకాకుండా అటుఆక్వారంగంలో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేసిన ఘనత కూడా శ్రీనివాస వర్మకు దక్కుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.అదేమాదిరిగా భీమవరం మున్సిపాలిటీ కౌన్సిలర్గా, ఫ్లోర్ లీడర్గా,ప్యానల్చైర్మన్గా,డిఎన్ఆర్ విద్యాసంస్థలకు జాయింట్ సెక్రటరీగా, భూపతిరాజు బాపిరాజు ఎడ్యుకేషనల్ సొసైటీకిచైర్మన్గా, భీమవరం బిల్డర్స్కు గౌరవప్రెసిడెంట్గా కూడా శ్రీనివాస్ వర్మ సేవలందిం చారు. ఇంతటి ఘన చరిత్ర గలిగిన ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రి పదవి రావడం పట్ల భీమవరం లోను,నర్సాపురం పార్లమెంటరీ పరిధిలోని బిజెపి శ్రేణు ల్లోనూ హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

చిన్న వెంకన్న సేవలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న వెంకన్న ఆలయానికి ఆదివారం ఉదయం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా వారు బంగారు వాకిటిన ప్రవేశించి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించి స్వామివారి శేష వస్త్రాలను సమర్పించారు.ఆలయ ఏ ఈ ఓ మెట్టపల్లి దుర్గారావు శ్రీవారి జ్ఞాపకను అందించారు.

నాయకర్కు శుభాకాంక్షలు తెలిపిన చాగంటి



నర్సాపురం,మేజర్ న్యూస్: ఎమ్మెల్యేగా ఎన్నికైన బొమ్మిడి నాయకర్ కు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు. లక్ష్మణేశ్వరంలోని చాగంటి నివాసం దగ్గర నుండి భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో అనుచరులతో కలిసి స్థానిక జనసేనకార్యాలయానికిచేరుకొనినాయకర్ను సత్కరించారు. అనంతరం కేకు కట్ చేయించి అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నాగేశ్వరరావుతో పాటు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు, చాగంటి అభిమానులు పాల్గొన్నారు.

రామోజీరావు మృతి తెలుగు జాతికే తీరని లోటు - ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు,మేజర్ న్యూస్: అక్షర యోధుడు,ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు మృతి ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని తెలుగు జాతికే తీరని లోటుఅనిపాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన హైదరాబాదులో రామోజీరావు భౌతిక కాయంను సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రామోజీరావుమృతి చెందారని తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురి చేసిందన్నారు. తెలుగు జాతిలోనే అత్యంత ఎవరెస్టు శిఖరం రామోజీరావుని అభివర్ణించారు.

కృష్ణయ్యపాలెంలో ఎమ్మెల్యే బొలిశెట్టి విజయోత్సవ ర్యాలీ

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:తాడేపల్లిగూడెంమండలం కృష్ణయ్యపాలెం నందు తెలుగుదేశంపార్టీ ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న జనసేన పార్టీ ఉమ్మడి ఎంఎల్ఏ బొలిశెట్టి శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జి. ముందుగా ముళ్ళమ్మ తల్లి ఆలయం నందు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొనీ,అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావుకి పూల దండవేసి అనంతరం గ్రామస్తులు ఇరువులుకి శాలువలతో సన్మానం చేసి విజయోత్సవ కేకు ను కట్ చేయించారు. ఈకార్యక్రమంలో కృష్ణయ్య పాలెం తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

జనసేనలో కీలకంగా వ్యవహరించిన నవీన్,నాగరాజు

చింతలపూడి
నవీన్ కుమార్

అడపా
నాగరాజు

టి.నర్సాపురం,మేజర్న్యూస్: టి.నరసాపురం మండలంలో జనసేన పార్టీలో పోలవరం నియోజకవర్గ ప్రోగ్రాం కమిటీ చైర్మన్ చింతలపూడి నవీన్ కుమార్,పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు అనే ఇద్దరు నాయకులు కీలకం అని చెప్పవచ్చు. జనసేన పార్టీ స్థాపించిన దగ్గర నుంచి ఎన్నో ఒడిదుడుకులు పడుతూ, ఒత్తిడిని అధిగమిస్తూ, అటు ఆర్థికంగా కూడా ఇబ్బంది పడుతూ ఎంతో కష్టపడి మరింత ఓపికగా వారిద్దరు పార్టీనినిలబెట్టారని పలువురు బహిరంగనే చెప్పుకుంటున్నారు. చింతలపూడి నవీన్ కుమార్, అడపా నాగరాజు ఇద్దరికిద్దరే అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగా రు.సుమారు పది సంవత్సరాల నుంచి వీరిపడిన కష్టం అంతా ఇంతా కాదు. మండలంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ, కేసులను సైతం లెక్కచేయకుండా ముందుకు సాగుతూ మండలంలో జనసేన సభ్యత్వాలు దగ్గర నుంచి ఆ పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమాలైనా అందరినీ కలుపుకుంటూ ముందుకు తీసుకెళ్లారు. మండలంలో పెద్దల సలహాలు తీసుకుంటూ పార్టీ అభివృద్ధికై నిరంతరం కష్టపడ్డారు అని చెప్పుకోవచ్చు.అందుకు నిదర్శనం ఈ గెలుపేనంటున్నారు. ఈ విషయంపై నవీన్, నాగరాజు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం, యువతీ యువకుల నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి తమ సహకారం మరింతగా అందిస్తామని తెలిపారు. పోలవరం నియోజకవర్గం జనసేన అభ్యర్థి చిర్రి బాలరాజు విజయానికి మండలంలో అందరూ కలిసికట్టుగా పనిచేశారని, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంపూర్ణంగా సహకరించారని పేర్కొన్నారు. మా కష్టంలో వారు కూడా భాగస్వామి అయినట్లు తెలిపారు.ముఖ్యంగా పార్టీలకి అతీతంగా యువత పార్టీ గెలుపు కోసం బాగా పోరాడారని చెప్పుకొచ్చారు.మండలంలో జనసేన గెలుపు కోసం సహకరించిన ప్రతి ఒక్కరికి ముఖ్యంగా మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని నవీన్, నాగరాజు పేర్కొన్నారు. అందరి సహాయ, సలహాలతో మండలంలో మరింత అభివృద్ధికి అంకితమై పని చేస్తామని వారు అన్నారు. పార్టీలకి అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తారని, వారి బాటలో టి. నర్సాపురం మండలంలో తాము పని చేస్తామని వారు అన్నారు.

కష్టపడి పని చేస్తే తగిన గుర్తింపు

- మాజీ ఎమ్మెల్యే బండారు,కొప్పర్తి

నరసాపురం,మేజర్ న్యూస్: పార్టీలో కష్టపడి పనిచేస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుంది మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కొప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మకు కేంద్ర మంత్రి పదవి వచ్చిన సందర్భంగా సభ ఏర్పాటు చేశారు. బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్న ఈ సభలో వారు మాట్లాడుతూ శ్రీనివాస వర్మ బిజెపి పార్టీలో అంకితభావంతో పనిచేయటం వల్ల అధినాయకత్వం గుర్తించి కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది అన్నారు.అనంతరం కేకును కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు మునుకోటి వెంకటేశ్వరరావు, జనసేన అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బొమ్మిడికి శుభాకాంక్షలు తెలిపిన స్కూల్స్ అసోసియేషన్

నర్సాపురం,మేజర్న్యూస్ : నరసాపురం నియోజకవర్గం చెందిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం ఎమ్మెల్యేబొమ్మిడినాయకర్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలనుఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులువేగి జకరయ్య, కార్యదర్శి శ్రీమన్నారాయణ, పిన్నిబీర, రాంబాబు, ఘంటసాల బ్రహ్మాజీ, జక్కం శెట్టి లా కేస్, రమేష్, జాన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోషన్ను అభినందిస్తున్న ఐటిడిఎ అధ్యక్షుడు అనీష్

చింతలపూడి,మేజర్న్యూస్: కూటమి విజయం అందరి విజయం అని కూటమి ఎంఎల్ఏ సొంగ రోషన్ కుమార్ తెలిపినట్లు చింతలపూడి ఐటీడీపీ అధ్యక్షుడు బోడా అనీష్ కుమార్ అన్నారు. ఆదివారం ఎంఎల్ఏ గా విజయ శంఖారావం మ్రోగించిన రోషన్ కుమార్ అనీష్ కుమార్ను మండల టీడీపీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యేగా సొంగ రోషన్ కుమార్ 27,766 ఓట్లతో భారీ మెజార్టీతో గెలవడం చాలా సంతోషమని ,నియోజకవర్గ అభివృద్ధి రోషన్ తో నే సాధ్యం అని అనీష్ అన్నారు. అందరీ సమిష్టి కృషి వల్లే నేను భారీ మెజారిటీతో గెలవడంజరిగిందని,అదేవిధంగా పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని,చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని,పార్టీ కార్యకర్తలందరికీ అందదండలుగా ఉంటానని ఎమ్మెల్యే రోషన్ అన్నారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ టీడీపీ కార్యదర్శి బోడ నాగ భూషణం,జిల్లా రైతు కార్యదర్శి కె శేషగిరిరావుపాల్గొన్నారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి ఎఐటియుసి అభినందనలు

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు శాసనసభ్యులుగా ఎన్నికైన బడేటి చంటినీ ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడుతున్న సందర్భంగా మున్సిపల్ కార్మికులుగా మీ సమస్యలు ఏమన్నా ఉంటే నా దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారం చేస్తానని తెలిపారు. మీరు తొందరపడి ఎటువంటి ఆందోళనలు చేయవద్దని ఆయన కోరారు. చంటి ని కలిసి అభినందించిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు ఏలూరు నగరపాలక సంస్థ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దొడ్డిగర్ల నాగబాబు యలగాడ శివకుమార్ ఇంటి అశోక్ అంతరాజు లీలా ప్రసాద్ గంట జానకిరామ్ డి రవీంద్ర కిలారి వెంకన్నబాబు మాడుగుల జగదీష్ గోవాడ మల్లేశ్వరరావు తంగెళ్ల ఉమా బంగారు రవణమ్మ అంతరాజు ఉమా తదితరులు ఉన్నారు.

రామోజీ అంత్యక్రియల్లో లోకేష్,రఘురామ కృష్ణంరాజు

హైదరబద్/భీమవరం,మేజర్ న్యూస్: అక్షర యోధుడు రామోజీ అంతిమ సంస్కారాలులో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి యువ శాసన సభ్యులు నారా లోకేష్, ఉండి శాసన సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞాన ఘని గ్రంధాలయం

పెదవేగి,మేజర్ న్యూస్: గ్రంథాలయం అంటే విజ్ఞానం అని పెదవేగి శాఖా గ్రంధాలయ గ్రంధ పాలకుడు తోట అరుణ కుమార్ అన్నారు. పెదవేగిలోని శాఖా గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. పలువురు విద్యార్థులు గ్రంధాలయానికి వచ్చి గ్రంధవరనం చేశారు. ఈ సందర్భంగా గ్రంధ పాలకుడు అరుణ కుమార్ మాట్లాడుతూ చదువుతోపాటు సృజనాత్మకతను పెంచే కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థిలో అంతర్లీనంగా ఉండే కళలు వెలికి వస్తాయని చెప్పారు. చదువుతోపాటు గ్రందపఠనం చేయడం విద్యార్థి ఉన్నతికి దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా గ్రంధపఠనం చేయాలని. అదే వారి జీవితాన్ని ఉన్నతమైన దిశగా నడిపిస్తుం దని ఆయన తెలిపారు.

బెట్టింగులకు బలైన సర్పంచి భర్త

నూజివీడు, మేజర్ న్యూస్ : నూజివీడు మండలం తూర్పు దిగవల్లి గ్రామ వైఎస్ఆర్సిపి సర్పంచ్ భర్త జగ్గవరపు వేణుగోపాల్ రెడ్డి అనుమానాస్పద స్థితిలో ఆదివారం మృతి చెందారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో సుమారు 30 కోట్ల రూపాయల వరకు బెట్టింగ్‌లు కట్టినట్లు తెలిసింది. ఎన్నికల ఫలితాలు నుండి గ్రామంలో కనిపించని వేణుగోపాల్ రెడ్డి. రెండు రోజుల క్రితం పందెం రాయుళ్లు అతని ఇంటిపై దాడి చేశారు. 9వ తేదీ ఆదివారం ఉదయం 5,30 గంటలకు ముక్కొల్లుపాడు- తూర్పు దిగవల్లి రోడ్డులోని ఆయన మామిడి తోటలో పురుగు మంది తాగి చనిపోయినట్లు గ్రామస్తులు సమాచారం అందించారు. దినితో మృతుడి భార్య విజయ ఇచ్చిన ఫిర్యాదు పై నూజివీడు రూరల్ సిఐ రామకృష్ణ దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

గంజాయి రహిత నియోజకవర్గంగా ఏలూరు

- అభినందన సమావేశంలో ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గాన్ని గంజాయి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దే విషయంలో కఠిన నిర్ణయాలకు వెనకాడేది లేదని,ఏ పార్టీకి చెందిన వారైనా గంజాయి విషయంలో యువతను తప్పుదారి పట్టిస్తే అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి హెచ్చరించారు.కేవలం 2 నెలల వ్యవధిలోగంజాయినిపూర్తిగాఅరికట్టేలాకార్యాచరణసిద్ధం చేసుకున్నానని, ఈ విషయంలో బాధ్యతగల ప్రతి పౌరుడు పూర్తిసహకారం అందించాలని కోరారు. ఏలూరులోని కట్టా సుబ్బారావుతోటలో ఎమ్మెల్యే బడేటి చంటి అభినందన సత్కార సభ అట్టహాసంగా జరిగింది. కట్టా సుబ్బారావుతోటలో జరిగిన సత్కార సభకు బడేటి చంటి,మీనా దంపతులు హాజరయ్యారు. తొలుత స్థానికంగా ఉన్న మెహర్ బాబా ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రత్యర్థిగా పోటీ చేసేందుకు ఎవరూ సాహసించని విధంగా మెరుగైన పాలన అందిస్తానని బడేటి చంటి భరోసా ఇచ్చారు. రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు సత్యవాడ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ బడేటి కుటుంబం రాజకీయాన్ని తన ఇంటిపేరుగా మార్చుకుందని,ఆ కుటుంబానికి చెందిన ఎంతోమంది నగరాభివృద్ధికి తమదైన శైలిలో కృషిచేసి బడేటి అంటే ట్రేడ్ మార్క్‌గా మార్చివేశారని చెప్పారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మరడాని రంగారావు, అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు, శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత ఎంబీఎస్ శర్మ, టిడిపి బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు లంక వెంకట రాజశేఖర్,కడియాల విజయలక్ష్మి, వేమూరి శ్రీధర్, వేమూరి బాలకృష్ణ, బ్రహ్మానందం, మాధవబాబు, శేషగిరిరావు, లంకపల్లి మాణిక్యాలరావు, జంగాల సుబ్బారావు, డాక్టర్ ప్రసాద్, శ్రీరంగం గోవర్ధన్, కంభంపాటి మురళీ, కనకమేడల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులను ఘనంగా సన్మానించారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివారం చిర్రివారిగూడెం లోని ఉపాధ్యాయురాలి వివాహానికి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయుడు పొట్ట నాగేశ్వరరావు సోదరి వధువు పొట్ట జోష్ణ ను ఆశీర్వదించారు. అలాగే కుటుంబ సభ్యులను బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించారు. అక్కడికి వచ్చిన పరిసర గ్రామ ప్రజలను పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ తనకు ఇంతటి అవకాశం కల్పించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలు తీరుస్తూ వారికి రుణపడి ఉంటానని అన్నారు.

రామోజీరావుకు నివాళులు

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు కే.పి.డిటి స్కూలులో అశోకనగర్ సోసైటీ ఆధ్వర్యంలో ఆదివారం పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది.వారికి నివాళులు అర్పించటంజరిగింది.సొసైట్ అధ్యక్షులు వి.యస్.ఆర్. ప్రసాద్,అశోక్ నగర్ వాసులు పాల్గొన్నారు.వివిధ రంగాలలో రామోజీరావు చేసిన సేవలను కొనియాడుతూ ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించిన మహనీయులు అని అన్నారు.

ఎన్‌టిఆర్,బాలయోగి విగ్రహాలకు పాలాభిషేకం

కైకలూరు,మేజర్ న్యూస్: కైకలూరు నియోజకవర్గం కైకలూరు తహసీల్దారు కార్యాలయ ఆవరణలో పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు,లోక్ సభ మాజీ స్పీకర్ జి.యమ్.సి బాలయోగి విగ్రహాలకు ముసుగు తీసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కో- కన్వీనర్ బొమ్మనబోయిన విజయలక్ష్మి,జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.కె.బాబు,పట్టణ అధ్యక్షులు యమ్.డి.జానీ,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,జిల్లా టిడిపి రజక సాధికారిక డైరెక్టర్ కంచర్ల రామకృష్ణ,మండల టిడిపి ఉపాధ్యక్షులు యమ్.డి.ఉస్మాన్,ముంగర మయూరి,పెచ్చెట్టి శ్యామలరావు,నంగెడ్డ పవన్ పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొన్న బొలెరో : ఇద్దరు మృతి

నూజివీడు,మేజర్ న్యూస్ : నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామం వద్ద ఆదివారం ఆటోని బొలేరో వాహనం ఢీకొన్న సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. మచిలీపట్టణం దగ్గర చిన్నాపురం గ్రామానికి చెందిన వారిగా రూరల్ పోలీసులు గుర్తించారు. నూజివీడులో బంధువుల ఇంటిదగ్గర అన్నప్రాసన ఫంక్షన్ చూసుకుని తిరిగి వెళుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. బొందిలి సునీత భాయ్ (45) సి.సాయి సింగ్ 6 నెల ల బాబు మృతి చెందినట్లుగా గుర్తించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

లయన్స్ జిల్లా ప్రి క్యాబినెట్ సమావేశము

ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు గ్రీన్ సిటీలో గల లయన్స్ జిల్లా భవనం నందు ఆదివారం లయన్స్ జిల్లా ప్రి క్యాబినెట్ సమావేశము జులై నుంచి గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్న కాకరాల వేణుబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ సేవలు జులై నుండి వచ్చే సంవత్సరం అంతా చేయవలసిన వివిధ సేవా కార్యక్రమాల గురించి జిల్లా నాయకులకి వివరించారు.

హానరరీ కమిటీ చైర్ పర్సన్ గట్టిం మాణిక్యాలరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతా సేవలందించిన సేవామృతులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ నెల 21 నుండి 25 తేదీలలో ఆస్ట్రేలియా మెల్బోర్న్ లో జరిగే అంతర్జాతీయ కన్వెన్షన్‌లో ప్రపంచ లయన్స్ అధ్యక్షుల వారి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఆస్ట్రేలియా బయలుదేరుతున్న గవర్నర్ దంపతులు కాకరాల వేణుబాబు, వెంకటరత్నం లకు విదేశీయానశుభాకాంక్షలు తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ వంకా రవీంద్రనాథ్,జిల్లా ప్రథమ వైస్ గవర్నర్‌గా ఎన్నికైన ఎన్‌వివిఎస్ పాపారావు నాయుడు,జిల్లా ద్వితీయ వైస్ గవర్నర్ గా ఎన్నికైన డాక్టర్ డి.సుబ్బారావు, జిల్లాపూర్వగవర్నర్లుపి.సుభాష్ బాబు,వి.కె.పంకజాక్షన్,వేమాకోటేశ్వరరావు,డాక్టర్ పి.విజయభాస్కర

రెడ్డి, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ,దామెర రంగారావు,ఈపూరి సత్యనారాయణ, గాట్ వైస్ చైర్మన్ వి.సత్యస్వరూప్,జిల్లా క్యాబినెట్ కార్యదర్సులు వి.రమేష్ దత్, ఎం.శ్రీహరి,జిల్లా కోశాధికారి రామారావు,చీఫ్ ఎడిటర్ వివి స్వామి,జిల్లానాయకులు ఎల్‌వెంకటే శ్వరరావు,సిహెచ్ రామమోహనరావు, కొరిపల్లి సత్యనారాయణ,వి.విష్ణు కుమార్, మురళీ కృష్ణంరాజు,గ్లోబల్ యాక్షన్ టీం సభ్యులు,రీజియన్, జోన్ చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాజశ్యామల యాగం

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని డాక్టర్ అంబుల మనోజ్ కుమార్తె అమరావతి మాజీ అంబాసిడర్ , వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి ముదినేపల్లిలో దిగ్విజయ రాజశ్యామల యాగం నిర్వహించారు.

ఈ సందర్భంగా వైష్ణవి మాట్లాడుతూ ముఖ్యంగా హిందూ మత పరిరక్షణ ,అమరావతినే ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిర్మించాలని,రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రహదారుల వ్యవస్థ మెరుగు పరచాలని,పరిశ్రమలు రాష్ట్రానికి తిరిగిరావాలని ,యువత మాదక ద్రవ్యాల నుండి విమోచింపబడి విద్యను పెంచేలా అనేక యూని వర్సిటీలు తీసుకు వచ్చేందుకు ఈ యాగం నిర్వహించా మన్నారు. చంద్రబాబునాయుడు,నరేంద్రమోడీ,పవన్‌కళ్యాణ్‌లకృషి సహకారంతోనే అమలుకు సాధ్యమన్నారు. నావంతు బాధ్యతగా రాజధాని నిర్మాణానికి ఎకరం పొలం అమ్మి రూ25 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు

తెలిపారు.అమరావతిని ప్రపంచంమెచ్చే రాజధానిగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని అవమాన పర్చిన దోషులను అరెస్ట్ చేయ్యాలి

తణుకు,మేజర్ న్యూస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమజిల్లా, కె గంగవరం మండలం ఎర్రపోతవరం లాకుల వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని అవమానపర్చిన దోషులను వెంటనే అరెస్ట్ చేయ్యాలని అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తణుకుపట్టణం ఇరగవరం రోడ్డు పాతూరు అంబేడ్కర్ సామాజిక భవనం ఆవరణలో ఆదివారం దళిత అంబేద్కర్ ఆలోచన వేదిక నాయకుల సమావేశం దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చింతపల్లి. గురుప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీల ముసుగులో అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరుస్తుంటే దళిత సమాజం చూస్తూ ఊరుకోవడం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక న్యాయ పోరాటసమితిరాష్ట్ర నాయకులు పేరూరి. మురళీకుమార్,అంబేద్కర్ ఆలోచన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవ్వాకుల. భరత్ కుమార్ నాయకులుకోలాటి. పెద్దిరాజు,తాడిపర్తి. సంపత్ రావు,కోరుకొండ.జాన్, బాతు. వేణుగోపాల్ ,డి.కె.వి.ప్రకాష్,సుకుమార్, చిరంజీవి,పాల్గొన్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతిపై కేసు నమోదు

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు జీలుగుమిల్లి ఎస్ఐ వి. చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని దర్భ గూడెం గ్రామానికి చెందిన బత్తుల వీరభద్ర స్వామి(32)తన ఇంట్లో ఉరివేసుకొని అనుమానస్పదంగా మృతి చెందాడు విషయం తెలిసిన జీలుగుమిల్లి ఎస్ఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీ పెద్దింటిలమ్మ దేవతను దర్శించుకున్న ఎమ్మెల్యే బడేటి చంటి

కైకలూరు,మేజర్‌న్యూస్:కొల్లేటి కోటలో శ్రీ పెద్దింటిలమ్మ దేవతను ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి),టిడిపి నాయకులు మద్యాహ్నపు బలరాం,తదితరులతో కలిసి ఆదివారం దర్శించుకున్నారు. బడేటిని ఆలయ ఈ ఓ కందుల గోపాలరావు సిబ్బందితో కలిసి ఆలయ అతిథి మర్యాదలతో మేళతాళాలతో స్వాగతం పలికారు.ఆలయఅర్చకులు వేద మంత్రాల నడుమ బడేటి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.భక్తుల కోరిన కోర్కెలు తీర్చే తల్లి పెద్దింటిలమ్మ తల్లి అని బడేటి అమ్మవారిని కొనియాడారు.పూజాకార్యక్రమం అనంతరం ఆలయ ఈఓ గోపాలరావు అమ్మవారి తీర్థ ప్రసాదాలు శాసన సభ్యులు బడేటి చంటికి అందజేశారు.కాగా ఆదివారం కావడంతో పెద్దింటిలమ్మ ఆలయం భక్తులతో కిటకిట లాడింది.అమ్మవారిని దర్శించుకునేందుకు విఐపిలు పెద్ద ఎత్తున కొల్లేటి కోతకు తరలి వచ్చారు.భక్తుల తాకిడికి దృష్టిలో పెట్టుకుని ఆలయ

ప్రాంగణంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ సిబ్బందితో తగిన చర్యలు చేపట్టామని ఈ ఓ గోపాలరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు పెటేటి పరమేశ్వర శర్మ తదితర అర్చక బృందంతో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధులు నిర్వహిస్తున్న వాలంటీర్‌లు

పాలకొల్లు,మేజర్ న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో వాలంటరీ వ్యవస్థను విధుల నుండి వైదొలగాలని ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి జూన్ 6వ తేదీ వరకు నిబంధనలు ఉండడంతో 6వ తేదీన రాజీనామాలు చేయని వాలంటీర్లు యధావిధిగా విధులకు హాజరయ్యి ఇంటింటికి తిరిగి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.

ప్రశాంతంగా ముగిసిన లాసెట్ పరీక్ష

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: రాష్ట్రంలోని న్యాయ కళాశాలలలో ప్రవేశానికి గానూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్ష లాసెట్ ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా తాడేపల్లిగూడెం శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 250 మందికి గానూ 205 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు. పరీక్షా కేంద్రం కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్ మరియు టి సి ఎస్ ప్రతినిధులు పరీక్షా నిర్వాహణను పర్యవేక్షించారు.

వర్మకు మంత్రి పదవిపై పివిఆర్ హర్షం

నర్సాపురం,మేజర్ న్యూస్ : నరసాపురం బిజెపి ఎంపీగా ఎన్నికైన భూపతి రాజు శ్రీనివాస్ వర్మకు కేంద్ర మంత్రివర్గంలో చోటు లభించడం హర్షించదగ్గ విషయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వరరావు(పివిఆర్) అన్నారు. ఆదివారంఆయన నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. విద్యార్థి వయసులోనుంచి సమస్యలపై పనిచేసి, అనంతరం ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి విద్యారంగంలో వర్మ అనేక సేవలు

అందించారన్నారు.బిజెపిలో చేరిన తర్వాత పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసారన్నారు. ఎంపీగా భారీ మెజార్టీ సాధించి ప్రజల మన్ననలు పొందారని పివిఆర్ అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరికి కూడా కేంద్ర మంత్రివర్గంలో చోటు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మారంపూడి రాము తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు వేసవి సెలవులను ఒక రోజు పొడిగించిన ప్రభుత్వం

అమరావతి/ ఏలూరు,మేజర్‌న్యూస్:పాఠశాలలపునః ప్రారంభతేదీని ఈనెల 12వ తేదీ నుండి 13వ తేదీకి పొడిగించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది. ఉపాధ్యాయుల అభ్యర్థనమేరకు పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల13న రాష్ట్రంలోని పాఠశాలల్లో బడిగంట మోగనుంది.12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న నేపథ్యంలో ఆకార్యక్రమానికి హాజరయ్యేందుకు వెసులుబాటు కల్పించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు కోరాయి.అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఈ నిర్ణయం వెలువరించింది.